కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్

కస్టమర్ల విశ్వాసానికి..
పారదర్శక విధానాలకు..
ప్రతిరూపం
MESARA
Infra Developers Limited

సంపుటి - 01 సంచిక -96 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 14-04-2026 మంగళవారం పేజీలు : 6

# తెలంగాణకు వడగాల్పుల హెచ్చరిక

## వారం రోజులు హీట్‌వేవ్ హెచ్చరిక

- ➪ తెలంగాణలో మండుతున్న ఎండలు
- ➪ రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు
- ➪ భానుడు విరుచుకుపడుతున్న వేడి
- ➪ 45 డిగ్రీలకు చేరే ఉష్ణోగ్రతలు
- ➪ ఉత్తర తెలంగాణలో తీవ్ర ఎండలు
- ➪ దక్షిణ జిల్లాల్లో కూడా వేడి పెరుగుతోంది
- ➪ మధ్యాహ్నం బయటకు రావొద్దు సూచన
- ➪ హైదరాబాద్‌లో హీట్ ఐలాండ్ ప్రభావం
- ➪ ప్రజలకు ఆరోగ్య శాఖ హెచ్చరికలు



**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** తెలంగాణలో భానుడు భగ్గుమంటున్నాడు. చాలా ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయట పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఉదయం 10 తర్వాత రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్ర ఎండలతో పాటు భరించలేని ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేసవి కాలం గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో రానున్న వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా టార్చర్ హీట్‌వేవ్ కొనసాగుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీలు అదనంగా నమోదవుతుండగా.. రానున్న వారం రోజులు మునుపెన్నడూ లేని విధంగా గరిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు చేరుకుంటాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరిస్తున్నారు.

ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, సరిహద్దు జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే దక్షిణ తెలంగాణ జిల్లాలు నల్గొండ, సూర్యాపేట, గద్వాల జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని అంటున్నారు. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు. ఆయా జిల్లాల్లో మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావటం మంచిది కాదని చెబుతున్నారు. హీట్ వేవ్స్ తీవ్రత కారణంగా శరీర ఉష్ణోగ్రతను అకస్మాత్తుగా పెరిగే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు.

హైదరాబాద్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెబుతున్నారు. కాంక్రీట్ భవనాలు, వాహనాల రద్దీ వల్ల నగరంలో హీట్ ఐలాండ్ ఎఫెక్ట్ కనిపిస్తోందని అంటున్నారు. వచ్చే వారం రోజుల పాటు నగరంలో వరుసగా 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. నగరవాసులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప మధ్యాహ్నం వేళ బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచించింది. ఇతర జిల్లాల్లో కూడా సగటు ఉష్ణోగ్రతలు 41 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు.

మిగతాది 2 లో..

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల




# బీజేపీకి లాభం కోసం దేశానికి నష్టం వద్దు..

## డిలిమిటేషన్ పై మోడీకి రేవంత్ రెడ్డి ట్వీట్




# ఏపీలో మున్సిపల్ ఎన్నికల నగారా

## 3,942కు చేరనున్న వార్డుల సంఖ్య!




**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** ఆంధ్రప్రదేశ్ లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని 87 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే ఎన్నికల నిర్వహణకు వెళ్లాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. ప్రస్తుతం ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి మొత్తం 3,206 వార్డులు, డివిజన్లు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేపడుతుండటంతో కొత్తగా మరో 736 వార్డులు పెరిగే అవకాశం ఉంది. దీంతో మొత్తం వార్డుల సంఖ్య 3,942కు చేరుకోనుంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా వార్డుల సరిహద్దులను మార్చడం, ఓటర్ల సంఖ్యను సమతుల్యం చేయడంపై అధికారులు దృష్టి సారించారు.

# 21 శతాబ్దం మహిళలదే

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోడీ సంచలన వ్యాఖ్యలు




**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** 1వ శతాబ్దం మహిళలదే అని, మహిళలు ముందుండి అభివృద్ధిని నడిపిస్తారని ఆశిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. మహిళా సాధికారిత లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు. ఇవాళ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్?లో నారీ శక్తి వందన్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మోడీ ఈ సందర్భంగా మాట్లాడుతూఅభివృద్ధి ప్రయాణంలో అతి పెద్ద నిర్ణయం తీసుకోబోతున్నామని 21వ శతాబ్ధంలో ఇది కీలక నిర్ణయం అన్నారు. కొత్త చరిత్ర లిఖించేందుకు చేరువలో ఉన్నామన్నారు. చట్టసభలో మహిళలకు రిజర్వేషన్ల కోసం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశం కాబోతోందని, మహిళా రిజర్వేషన్ బిల్లుకు 2023 నుంచి అన్ని పక్షాలు మద్దతు ఇస్తున్నాయన్నారు.

# ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

## మంత్రులకు సింగపూర్‌లో ట్రైనింగ్




**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుపరిపాలనను బలోపేతం చేయడం, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వ పరిపాలనలో ఆధునిక విధానాలు, ఆర్థిక వృద్ధి వ్యూహాలు, ప్రజా సేవల మెరుగుదల వంటి అంశాలపై మంత్రులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన తొమ్మిది మంది మంత్రుల బృందం ఈ నెల 21 నుంచి 27 వరకు సింగపూర్‌లో పర్యటించనుంది.

# లాలూ ప్రసాద్ యాదవ్‌కు సుప్రీంకోర్టులో నిరాశ




**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సుప్రీంకోర్టులో నిరాశ మిగిలింది. ల్యాండ్-ఫర్-జాబ్స్ స్కామ్‌కు సంబంధించి తనపై, తన కుటుంబ సభ్యులపై నమోదైన ఎఫ్ఐఆర్, తదుపరి చర్యలను కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్. కోటేశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పునిస్తూ, కేసు విచారణను నిలిపివేయలేమని స్పష్టం చేసింది.

# కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

- అంగన్‌వాడీ ఫోన్ల కొనుగోలుపై ఆరోపణలు
- అసత్య ప్రచారంపై మంత్రి ఆగ్రహం
- 48 గంటల్లో క్షమాపణ డిమాండ్




**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం తారాస్థాయికి చేరింది. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు లీగల్ నోటీసులు పంపడం ఇప్పుడు స్టేట్ పాలిటిక్స్‌లో సంచలనంగా మారింది. అయితే, అంగన్‌వాడీ టీచర్ల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన మొబైల్ ఫోన్ల విషయంలో భారీగా అవినీతి జరిగిందని బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం గత కొన్ని రోజులుగా ఆరోపణలు చేస్తోంది. తక్కువ ధర ఉన్న ఫోన్లను ఎక్కువ ధరకు కొనుగోలు చేశారని, ఇందులో మంత్రి సీతక్క హస్తం ఉందని పోస్టులు వైరల్ అయ్యాయి.

మంత్రి సీతక్క రియాక్షన్..

తనతో పాటు ప్రభుత్వంపై బీఆర్ఎస్ శ్రేణులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని మంత్రి సీతక్క తీవ్రంగా పరిగణించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు.

BNS BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్



# తెలంగాణకు వడగాల్పుల హెచ్చరిక

**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** తెలంగాణలో భానుడు భగ్గుమంటున్నాడు. చాలా ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 తర్వాత కాలు బయట పెట్టాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఉదయం 10 తర్వాత రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. తీవ్ర ఎండలతో పాటు భరించలేని ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వేసవి కాలం గరిష్ఠ స్థాయికి చేరుకోవడంతో రానున్న వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా టార్చర్ హీట్‌వేవ్ కొనసాగుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీలు అదనంగా నమోదవుతుండగా.. రానున్న వారం రోజులు మునుపెన్నడూ లేని విధంగా గరిష్ఠ స్థాయికి ఉష్ణోగ్రతలు చేరుకుంటాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరిస్తున్నారు.

ముఖ్యంగా ఉత్తర తెలంగాణ, సరిహద్దు జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే దక్షిణ తెలంగాణ జిల్లాలు నల్గొండ, సూర్యాపేట, గద్వాల జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని అంటున్నారు. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 నుంచి 45 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు. ఆయా జిల్లాల్లో మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావటం మంచిది కాదని చెబుతున్నారు. హీట్ వేవ్స్ తీవ్రత కారణంగా శరీర ఉష్ణోగ్రతను అకస్మాత్తుగా పెరిగే ప్రమాదం ఉందని జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు.

హైదరాబాద్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందని చెబుతున్నారు. కాంక్రీట్ భవనాలు, వాహనాల రద్దీ వల్ల నగరంలో హీట్ ఐలాండ్ ఎఫెక్ట్ కనిపిస్తోందని అంటున్నారు. వచ్చే వారం రోజుల పాటు నగరంలో వరుసగా 40 నుంచి 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. నగరవాసులు తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప మధ్యాహ్నం వేళ బయటకు రావొద్దని వాతావరణ శాఖ సూచించింది. ఇతర జిల్లాల్లో కూడా సగటు ఉష్ణోగ్రతలు 41 నుంచి 43 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని హెచ్చరిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తీసుకోండి..

తీవ్రమైన ఎండల దృష్ట్యా తెలంగాణ ఆరోగ్య శాఖ ప్రజలకు పలు సూచనలు జారీ చేసింది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు. బయటకు వెళితే.. గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలి.

దాహం లేకపోయినా క్రమం తప్పకుండా నీరు తాగుతూ ఉండాలి. మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం వంటి లిక్విడ్ పదార్థాలు శరీరంలో డీహైడ్రేషన్ రాకుండా కాపాడతాయి.

లేత రంగు కాటన్ దుస్తులు ధరించడం వల్ల శరీరానికి గాలి తగిలి వేడి తగ్గుతుంది.

నూనెలో వేయించిన పదార్థాలు, మసాలాలు ఎక్కువగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక ప్రోటీన్ ఉండే ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ ఉష్ణాన్ని ఉత్పత్తి చేస్తుంది, కాబట్టి జాగ్రత్తగా ఉండాలి.

చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు ఎండల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి. అస్వస్థతగా అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

# కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు

**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ యుద్ధం తారాస్థాయికి చేరింది. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క.. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు లీగల్ నోటీసులు పంపడం ఇప్పుడు స్టేట్ పాలిటిక్స్‌లో సంచలనంగా మారింది. అయితే, అంగన్‌వాడీ టీచర్ల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన మొబైల్ ఫోన్ల విషయంలో భారీగా అవినీతి జరిగిందని బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం గత కొన్ని రోజులుగా ఆరోపణలు చేస్తోంది. తక్కువ ధర ఉన్న ఫోన్లను ఎక్కువ ధరకు కొనుగోలు చేశారని, ఇందులో మంత్రి సీతక్క హస్తం ఉందని పోస్టులు వైరల్ అయ్యాయి.

మంత్రి సీతక్క రియాక్షన్..

తనతో పాటు ప్రభుత్వంపై బీఆర్ఎస్ శ్రేణులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని మంత్రి సీతక్క తీవ్రంగా పరిగణించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ఆరోపణలకు బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినేతగా కేసీఆర్‌కు ఆమె లీగల్ నోటీసులు పంపారు. అవాస్తవ ప్రచారం చేసినందుకు సోషల్ మీడియాలో 48 గంటల్లో పెట్టిన పోస్టులు తొలగించి క్షమాపణ చెప్పాలని.. లేని పక్షంలో చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని నోటీసులలో పేర్కొన్నట్లు సమాచారం. ప్రభుత్వ కొనుగోళ్లు అన్నీ పారదర్శకంగా జరుగుతున్నాయని, బీఆర్ఎస్ నాయకులు ఓటమిని జీర్ణించుకోలేక ఇలాంటి చిల్లర ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి. ఈ నోటీసులపై బీఆర్ఎస్ అధినేత, పార్టీ వర్గాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాల్సిందే మరి.

# 21 శతాబ్దం మహిళలదే.. మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోడీ సంచలన వ్యాఖ్యలు

**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** 21వ శతాబ్దం మహిళలదే అని, మహిళలు ముందుండి అభివృద్ధిని నడిపిస్తారని ఆశిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. మహిళా సాధికారిత లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని చెప్పారు.సోమవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నారీ శక్తి వందన్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మోడీ ఈ సందర్భంగా మాట్లాడుతూఅభివృద్ధి ప్రయాణంలో అతి పెద్ద నిర్ణయం తీసుకోబోతున్నామని 21వ శతాబ్ధంలో ఇది కీలక నిర్ణయం అన్నారు. కొత్త చరిత్ర లిఖించేందుకు చేరువలో ఉన్నామన్నారు. చట్టసభలో మహిళలకు రిజర్వేషన్ల కోసం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశం కాబోతోందని, మహిళా రిజర్వేషన్ బిల్లుకు 2023 నుంచి అన్ని పక్షాలు మద్దతు ఇస్తున్నాయన్నారు.

2029లోగా మహిళా రిజర్వేషన్లు:

కేంద్రం తీసుకునే ఈ నిర్ణయం మహిళలకు అంకితం చేస్తున్నామని మోడీ చెప్పారు. స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలను నెరవేరుస్తుందని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదన్నారు. మహిళా బిల్లుపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని ఈ నెల 16 నుంచి ఈ బిల్లుపై పార్లమెంట్ చర్చిస్తుందన్నారు. 2029 లోగా మహిళా రిజర్వేషన్ల బిల్లును అమలు చేయాలన్నారు. దేశాభివృద్ధిలో మహిళలది కీలక పాత్ర అని సామాజిక న్యాయం ఇప్పుడు కేవలం నినాదం కాదన్నారు. మహిళల కలలకు రెక్కలు తొడుగుతున్నాం. దేశంలో రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి వంటి పదవుల్లో మహిళలు ఉన్నారు.

# బీజేపీకి లాభం కోసం దేశానికి నష్టం వద్దు.. డిలిమిటేషన్ పై మోడీకి రేవంత్ రెడ్డి ట్వీట్


**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఈ నిర్ణయంతో బీజేపీకి తాత్కాలికంగా లాభం జరగవచ్చు కానీ కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు డీలిమిటేషన్ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీకి ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మహిళా రిజర్వేషన్లు, డిలిమిటేషన్ వేర్వేరు అంశాలని, మహిళా కోటాను వెంటనే అమలు చేస్తే స్వాగతిస్తాం. కానీ మహిళా రిజర్వేషన్లను ఒక ముసుగుగా ఉపయోగించి జనాభా ఆధారితంగా లోక్‌సభ స్థానాల డిలిమిటేషన్‌ను ముందుకు తీసుకురావడం సరికాదన్నారు.

పార్టీ కంటే జాతీయ ప్రయోజనం ముఖ్యం:

పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనం ముఖ్యం అని డిలిమిటేషన్‌కు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై జాతీయ ఏకాభిప్రాయం అవసరం అని ఈ విషయంలో అన్ని పార్టీలతో చర్చించాలని సూచించారు. ప్రత్యామ్నాయ నమూనాలను సైతం రేవంత్ రెడ్డి షేర్ చేశారు. డిలిమిటేషన్ కు జీఎస్టీపీ (రాష్ట్ర స్థూల ఉత్పత్తి) ఫార్ములాను సూచించారు. ప్రగతిశీల రాష్ట్రాలకు పొలిటికల్ డివిడెంట్ దక్కాలని 50-50 గ్రోత్ ఫార్ములాను సూచించారు.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు విద్యాశాఖ నుంచి గుడ్ న్యూస్ అందింది. రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నిర్వహణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం, ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ ఏడాదిలో ఇది రెండో టెట్ నోటిఫికేషన్ కావడంతో, డీఎస్సీ కోసం సిద్ధమవుతున్న వేలాది మంది అభ్యర్థులకు ఇది ఒక అద్భుతమైన అవకాశం గా మారనుంది.


Government of Telangana, Department of School Education
Telangana Teacher Eligibility Test (TGTET-June-2026)

PRESS NOTE TO BE ISSUED AS A NEWS ITEM

Rc.No. 222/TGTET-June-2026/2026 Dt.13.04.2026

All candidates intending to appear for the Telangana Teacher Eligibility Test are informed that notification inviting applications from eligible candidates shall be published on 14.04.2026 for conduct of Telangana Teacher Eligibility Test - TGTET-June-2026 to be conducted in the state in online mode as Computer Based Test between 15.06.2026 and 30.06.2026. Interested candidates can download the Information Bulletin and detailed Notification from the website https://schooledu.telangana.gov.in from 15.04.2026 onwards. Candidates can submit their application Online from 15.04.2026 to 30.04.2026 at https://schooledu.telangana.gov.in.

Dr E Naveen Nicolas, I.A.S
Director, School Education &
Chairperson, TGTET

తక్కువ సమయం ఉన్నందున అభ్యర్థులు అప్రమత్తమై దరఖాస్తు ప్రక్రియను త్వరగా పూర్తి చేసుకోవాలని అధికారులు సూచించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం, జూన్ నెలలో టెట్ పరీక్షలను నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. పరీక్షా కేంద్రాల ఎంపిక, హాల్ టికెట్ల జారీ, ఇతర సాంకేతిక అంశాలపై విద్యాశాఖ ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. దీంతో అభ్యర్థులు సిలబస్‌ను సరిచూసుకుని, జూన్‌లో జరిగే పరీక్షలకు సిద్ధం కావాలని విద్యా నిపుణులు సూచిస్తున్నారు.

దరఖాస్తు గడువు - ఫీజు వివరాలు

టెట్ 2026కి అభ్యర్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 15 నుంచి ఏప్రిల్ 30 వరకు అవకాశం కల్పించారు. ఈ పరీక్షలకు ఒక్క పేపర్‌కు బీసీ/ఓసీ అభ్యర్థులకు 750, ఎస్సి/ఎస్టి/పిఎచ్ అభ్యర్థులకు 700. రెండు పేపర్లకు బీసీ/ఓసీ అభ్యర్థులకు 1000, ఎస్సి/ఎస్టి/పిఎచ్ అభ్యర్థులకు 950 రూపాయలకు చెల్లించాల్సి ఉంటుంది.

పరీక్షల షెడ్యూల్- అర్హత మార్కులు

టెట్ పరీక్షలను జూన్ 15 నుండి జూన్ 30, 2026 మధ్య కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహించనున్నారు. అభ్యర్థులు జూన్ 09 నుండి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలంటే జనరల్/ఈ డబ్ల్యూఎస్ అభ్యర్థులకు 60%, బీసీ అభ్యర్థులకు 50%, ఎస్సి/ఎస్టి/పిఎచ్ అభ్యర్థులకు 40% అంతకంటే ఎక్కువ మార్కులు రావడం తప్పనిసరి. ఈ పరీక్షా ఫలితాలను జూలై 28 నుండి 31 మధ్య విడుదల చేసేందుకు విద్యాశాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. అభ్యర్థులు పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు కోరుతున్నారు.

# లాలూ ప్రసాద్ యాదవ్‌కు సుప్రీంకోర్టులో నిరాశ




**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సుప్రీంకోర్టులో నిరాశ మిగిలింది. ల్యాండ్-ఫర్-జాబ్స్ స్కామ్‌కు సంబంధించి తనపై, తన కుటుంబ సభ్యులపై నమోదైన ఎఫ్ఐఆర్, తదుపరి చర్యలను కొట్టివేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్. కోటేశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పునిస్తూ, కేసు విచారణను నిలిపివేయలేమని స్పష్టం చేసింది. అయితే, అనారోగ్య కారణాల దృష్ట్యా విచారణ సమయంలో లాలూ ప్రసాద్ యాదవ్ వ్యక్తిగతంగా ట్రయల్ కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం లేదని ధర్మాసనం వెసులుబాటు కల్పించింది.

ట్రయల్ కోర్టుకే నిర్ణయాధికారం..

కేసులోని మెరిట్స్‌ను పరిశీలించే అధికారాన్ని సుప్రీంకోర్టు ట్రయల్ కోర్టుకే వదిలేసింది. చట్టప్రకారం విచారణ కొనసాగించవచ్చని పేర్కొంది. రైల్వే శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగాల కోసం అభ్యర్థుల నుంచి తక్కువ ధరకు భూములను తన కుటుంబ సభ్యుల పేరిట లాలూ ప్రసాద్ రాయించుకున్నారని ఈ కేసులో ప్రధాన ఆరోపణ. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఈడీ, సీబీఐ దర్యాప్తు చేస్తున్నాయి. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో లాలూ కుటుంబానికి ఈ కేసులో న్యాయ పరమైన చిక్కులు మరింత కొనసాగనున్నాయి.

# ఏపీలో మున్సిపల్ ఎన్నికల నగారా 3,942కు చేరనున్న వార్డుల సంఖ్య!





**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** ఆంధ్రప్రదేశ్ లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని 87 మున్సిపాలిటీలు, 13 కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే ఎన్నికల నిర్వహణకు వెళ్లాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. ప్రస్తుతం ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి మొత్తం 3,206 వార్డులు, డివిజన్లు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజన చేపడుతుండటంతో కొత్తగా మరో 736 వార్డులు పెరిగే అవకాశం ఉంది. దీంతో మొత్తం వార్డుల సంఖ్య 3,942కు చేరుకోనుంది. పెరిగిన జనాభాకు అనుగుణంగా వార్డుల సరిహద్దులను మార్చడం, ఓటర్ల సంఖ్యను సమతుల్యం చేయడంపై అధికారులు దృష్టి సారించారు.

ఆగస్టు, సెప్టెంబర్‌లో ఎన్నికలు..?

డీలిమిటేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసి, ఆగస్టు లేదా సెప్టెంబర్ నెలల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఈసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వార్డుల విభజన ప్రక్రియ ముగిసిన వెంటనే ఓటర్ల జాబితా తయారీ, రిజర్వేషన్ల ఖరారు వంటి కీలక ఘట్టాలు పూర్తి కానున్నాయి. మరోవైపు, రాష్ట్రంలోని మరో 23 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి కోర్టుల్లో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ న్యాయపరమైన చిక్కులు తొలగి, తుది తీర్పు వెలువడిన తర్వాతే ఆయా చోట్ల ఎన్నికల నిర్వహణపై అధికారులు నిర్ణయం తీసుకోనున్నారు. వార్డుల విభజన ప్రక్రియ ప్రారంభం కావడంతో అప్పుడే రాష్ట్రంలో రాజకీయ వేడి మొదలైంది. ప్రధాన పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపిక, వార్డుల వారీగా సమీకరణాలపై దృష్టి సారించాయి.

# నాంపల్లి రెడ్ హిల్స్‌లో అగ్నిప్రమాదం



**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** ఓ భవనంలోని మూడవ అంతస్తులో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న ఘటన నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. నాంపల్లి రెడ్ హిల్స్ లోని ఓ భవనంలోని మూడవ అంతస్తులో సోమవారం ఉదయం షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకుని ప్రమాద సమయంలో భవనంలో ఉన్న 23 మంది నివాసితులను కాపాడి సురక్షితంగా బయటకు తీసుకు రావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏపీ సర్కార్ కీలక నిర్ణయం మంత్రులకు సింగపూర్‌లో ట్రైనింగ్



**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుపరిపాలనను బలోపేతం చేయడం, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పరిపాలనలో ఆధునిక విధానాలు, ఆర్థిక వృద్ధి వ్యూహాలు, ప్రజా సేవల మెరుగుదల వంటి అంశాలపై మంత్రులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి చెందిన తొమ్మిది మంది మంత్రుల బృందం ఈ నెల 21 నుంచి 27 వరకు సింగపూర్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో పాలన, ఆర్థికాభివృద్ధి, నగరాభివృద్ధి, ప్రజా సేవల నిర్వహణ తదితర అంశాలపై నిపుణుల నుంచి శిక్షణ పొందనున్నారు. సింగపూర్ పర్యటనకు వెళ్లనున్న మంత్రుల్లో నారాయణ, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, బీసీ జనార్ధన్ రెడ్డి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు ఉన్నారు. మంత్రులతో పాటు రాష్ట్ర ప్రణాళిక విభాగానికి చెందిన సీనియర్ అధికారులు కూడా ఈ పర్యటనలో పాల్గొననున్నారు. సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన అనంతరం, అక్కడ నేర్చుకున్న అంశాలను రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పాలనా వ్యవస్థలోని ఇతర విభాగాలకు అందించేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. 'స్వర్ణాంధ్ర 2047 విజన్' అమలులో భాగంగానే ఈ శిక్షణా పర్యటనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర పరిపాలనను తీర్చిదిద్దడం, అంతర్జాతీయ ప్రమాణాల సేవలను అందించడం లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# బయోమెట్రిక్ ఓటింగ్‌పై కేంద్రం, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు!



న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్): దేశవ్యాప్తంగా నకిలీ ఓట్లకు చెక్ పెట్టి, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు రంగం సిద్ధమవుతోంది. ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువసార్లు ఓటు వేయకుండా నిరోధించేందుకు బయోమెట్రిక్ వ్యవస్థ ను ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై తమ వివరణ ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది.

పిటిషనర్ వాదన ఏమిటంటే..?

ప్రస్తుతం ఉన్న సిరా గుర్తు విధానం నకిలీ ఓట్లను పూర్తిగా అరికట్టలేక పోతోందని, ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న తరుణంలో వేలిముద్రలు, ఐరిస్ స్కానింగ్ వంటి బయోమెట్రిక్ పద్ధతులను పోలింగ్ స్టేషన్లలో అమలు చేయాలని పిటిషనర్ కోరారు. ఓటు వేయడానికి ముందు ఓటరు బయోమెట్రిక్ వివరాలను ఆధార్, ఇతర డేటాబేస్‌తో సరిపోల్చడం ద్వారా అక్రమాలకు తావులేకుండా చేయవచ్చని పిటిషనర్ కోర్టుకు విన్నవించారు.

కోర్టు ఆదేశాలు..

ఈ ప్రతిపాదనపై ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. బయోమెట్రిక్ వ్యవస్థను అమలు చేయడం వల్ల ఓటర్ల గోప్యతకు కలిగే ముప్పు, మౌలిక సదుపాయాల కల్పన, అయ్యే ఖర్చు వంటి అంశాలపై వివరణ ఇవ్వాలని కేంద్రానికి, ఈసీకి సూచించింది. తదుపరి విచారణను మరికొన్ని వారాలకు వాయిదా వేసింది. ఒకవేళ ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే, భారత ఎన్నికల చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలవనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై మంత్రి పొన్నం బిగ్ అప్‌డేట్




**న్యూస్ డెస్క్, 13 ఏప్రిల్ (బిఎన్ఎస్):** ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం, సమ్మె అంశంపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విలీనం అంశం కమిటీ దగ్గర ఉందని, సమ్మె విషయంలో రెండు సమస్యలపై మినహా మిగతా అంశాలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సిబ్బందికి సంబంధించిన అంశాలు పరిష్కరిస్తామని, ప్రేరేపిత సమ్మెలకు వెళ్ళవద్దని ఆర్టీసీ కార్మికులను కోరారు. పెండింగ్ డీఏ ఇచ్చామి పీఆర్సీపై ఆలోచన చేస్తున్నామన్నారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను అధికారులతో కలిసి మంత్రి విడుదల చేశారు.

ఈనెల 13 నుంచి అరైవ్ - అలైవ్: 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రోడ్ సేఫ్టీ కోసం పోలీస్, రవాణా శాఖ అరైవ్ - అలైవ్ కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి పొన్నం చెప్పారు. రవాణా నిబంధనలు, ప్రమాదాలకు కారణాలు చర్చించి, వాటిని తగ్గించే చర్యలు తీసుకోవడానికి కార్యక్రమం చేపట్టామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం రవాణా శాఖ చర్యలు తీసుకుంటుందని ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 6 రోజుల్లో అన్ని జిల్లాల్లో శాఖ పరంగా సమీక్షలు చేసుకుంటామని చెప్పారు. ప్రమాదాల నివారణ, ప్రాణ నష్టం లేకుండా చూడటమే కార్యక్రమం లక్ష్యం అని యాక్సిడెంట్ అయిన గంటలో గోల్డెన్ అవర్‌లో బాధితులను ఆస్పత్రిలో చేర్పిస్తే రహవీర్ అవార్డ్ తో సత్కరిస్తున్నామన్నారు.

సంస్కరణలు అమలు:

చెక్ పోస్టులు ఎత్తివేసి సంస్కరణలు తీసుకొచ్చామని పొన్నం చెప్పారు. అన్ని స్కూళ్ళలో విద్యార్థులకు రవాణా నిబంధనలు వివరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీలో 30 ఏళ్ల సర్వీసులో ఉండి, ఒక్క యాక్సిడెంట్ కూడా చేయని వారికి సన్మానం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రోడ్ సేఫ్టీ సమావేశాలు ప్రతీ జిల్లాలో నిర్వహించాలని ఈ సందర్భంగా ఆదేశించారు.

# కొల్లూరులో కొత్త దిశ... విశ్వాసంతో ముందుకు కదులుతున్న ప్లాట్ యజమానులు

## మెసారా ఇన్‌ఫ్రా కేంద్రంగా ఐక్యతకు రూపం

కొల్లూరు భూముల వ్యవహారం ఇప్పుడు ఒక కొత్త దశలోకి అడుగుపెట్టింది. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న వివాదాల మధ్య, చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు స్పష్టమైన దిశలో కదులుతున్నారు. ముఖ్యంగా మెసారా ఇన్‌ఫ్రాపై పెరుగుతున్న నమ్మకం, ఈ పరిణామానికి కేంద్రబిందువుగా మారింది.

వ్యక్తిగతంగా సమస్యలను ఎదుర్కొన్న యజమానులు ఇప్పుడు ఒకే వేదికపైకి చేరుతున్నారు. "సమిష్టిగా ముందుకు సాగితేనే న్యాయం సాధ్యం" అన్న భావనతో వారు ఐక్యంగా కదులుతున్నారు. ఈ ఐక్యతకు మెసారా ఇన్‌ఫ్రా వేదికగా నిలవడం, ఈ ఉద్యమానికి ప్రత్యేకతను తెచ్చింది.

MESARA
Infra Developers Limited

పునాది వేసిన చట్టబద్ధత -- యాజమాన్యానికి బలమైన ఆధారం
1984లో అధికారికంగా ప్లాట్ల విభజన
చట్టపరమైన రిజిస్ట్రేషన్ల ద్వారా హక్కుల స్థిరీకరణ
వరుసగా జరిగిన చట్టబద్ధ లావాదేవీలు

కొల్లూరు ప్రాంతంలో 1984లో భూములు అధికారికంగా ప్లాట్లుగా విభజించబడ్డాయి. అప్పటి చట్టపరమైన విధానాల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యి, వేలాది మంది కొనుగోలు దారులు తమ పేర్లపై హక్కులను నమోదు చేసుకున్నారు. ఈ ప్రక్రియ పూర్తిగా చట్టబద్ధంగా జరిగినదని యజమానులు చెబుతున్నారు.

కాలక్రమేణా ఈ ప్లాట్లు పలుమార్లు చేతులు మారినా, ప్రతి సారి చట్టబద్ధ విధానాలను అనుసరించడం జరిగింది. అందువల్ల ప్రస్తుతం ఉన్న ప్లాట్ యజమానులకే అసలైన యాజమాన్య హక్కులు ఉన్నాయని వారు స్పష్టం చేస్తున్నారు. ఈ చట్టబద్ధతే ఇప్పుడు వారి పోరాటానికి ప్రధాన బలం.

అభివృద్ధి తరంగం -- వివాదాలకు దారి తీసిన మార్పులు
2002లో అవుటర్ రింగ్ రోడ్ ప్రతిపాదన
భూముల విలువల వేగవంతమైన పెరుగుదల
వివాదాస్పద లావాదేవీల ఆరోపణలు

2002లో అవుటర్ రింగ్ రోడ్ ప్రతిపాదన వెలువడిన తరువాత కొల్లూరు ప్రాంతం అభివృద్ధి దిశగా వేగంగా మారింది. భూముల విలువలు పెరగడం, పెట్టుబడులు పెరగడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి.

అయితే ఈ అభివృద్ధి మధ్య కొన్ని వివాదాస్పద లావాదేవీలు చోటుచేసుకున్నాయని యజమానులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ప్లాట్లుగా ఉన్న భూములను ఎకరాలుగా చూపిస్తూ విక్రయాలు జరగడం వల్ల అసలు యజమానుల హక్కులు ప్రభావితమయ్యాయి. ఈ పరిణామాలు సమస్యను మరింత క్లిష్టంగా మార్చాయి.

న్యాయపరమైన మార్గం -- యజమానులకు ఊతం
రిజిస్ట్రేషన్ చట్టబద్ధతకు ప్రాధాన్యం
యజమానుల్లో పెరిగిన ధైర్యం
చట్టబద్ధ హక్కులపై స్పష్టత

కొల్లూరు భూముల అంశం న్యాయపరమైన దిశలోకి వెళ్లిన తరువాత పరిస్థితుల్లో మార్పు వచ్చింది. ముఖ్యంగా చట్టబద్ధ రిజిస్ట్రేషన్ లావాదేవీల ప్రాముఖ్యత మరోసారి ముందుకు వచ్చింది.

ఈ పరిణామాలు ప్లాట్ యజమానులకు న్యాయపరమైన బలం ఇచ్చాయి. తమ హక్కులు చట్టబద్ధమైనవేనన్న విశ్వాసంతో వారు మరింత సంఘటితంగా ముందుకు సాగుతున్నారు. న్యాయబద్ధతే సమస్య పరిష్కారానికి మార్గమని వారు భావిస్తున్నారు.

మెసారా ఇన్‌ఫ్రా -- విశ్వాసానికి కేంద్రంగా మారిన వేదిక
పారదర్శక విధానాలు
చట్టబద్ధ లావాదేవీలకు కట్టుబాటు
కష్టమర్లలో పెరుగుతున్న నమ్మకం

మెసారా ఇన్‌ఫ్రా సంస్థ చట్టబద్ధత, పారదర్శకతతో వ్యవహరిస్తున్న వేదికగా గుర్తింపు పొందింది. ప్రతి లావాదేవీ స్పష్టంగా ఉండేలా చూసే విధానం యజమానుల్లో విశ్వాసాన్ని పెంచింది.

ఈ కారణంగా ప్లాట్ యజమానులు మెసారా ఇన్‌ఫ్రా వైపు మొగ్గు చూపుతున్నారు. తమ సమస్యలకు సరైన పరిష్కారం చూపగల సంస్థ ఇదేనన్న భావన బలపడుతోంది. దీంతో యజమానులు పెద్ద సంఖ్యలో ఆ సంస్థతో కలిసి నడవాలని నిర్ణయిస్తున్నారు.

నాయకత్వ ప్రభావం -- ఐక్యతకు దారితీసిన శక్తి
విలువలకు కట్టుబడి ఉన్న నాయకత్వం
పారదర్శక నిర్ణయాలు
యజమానుల్లో విశ్వాసం పెంపు

మెసారా ఇన్‌ఫ్రా అధినేత మారెళ్ల పెంచల సుబ్బారెడ్డి నాయకత్వం ఈ పరిణామాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. విలువలకు కట్టుబడి, పారదర్శకంగా వ్యవహరించే వ్యక్తిగా ఆయనకు ఉన్న గుర్తింపు యజమానుల్లో నమ్మకాన్ని పెంచింది.

ఆయన మార్గదర్శకత్వంలో సమస్యకు చట్టబద్ధ పరిష్కారం లభిస్తుందని యజమానులు నమ్ముతున్నారు. ఈ విశ్వాసమే వారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. నాయకత్వంపై ఉన్న నమ్మకం ఉద్యమాన్ని మరింత బలంగా ముందుకు నడిపిస్తోంది.

సమిష్టి కదలిక -- విజయానికి మార్గం
యజమానుల ఐక్యత
స్వచ్ఛంద సంఘీభావం
సమిష్టి పోరాటం

కొల్లూరు ప్లాట్ యజమానులు ఇప్పుడు ఒక ఐక్య శక్తిగా మారుతున్నారు. వ్యక్తిగతంగా పోరాడటానికి బదులుగా, సమిష్టిగా ముందుకు సాగితేనే విజయం సాధ్యమని వారు భావిస్తున్నారు.


మెసారా ఇన్‌ఫ్రాతో కలిసి నడవడం ద్వారానే తమ హక్కులను సాధించగలమన్న నమ్మకం వారిలో పెరిగింది. ఈ ఐక్యతే ఇప్పుడు కొల్లూరు అంశంలో కీలక మలుపు తీసుకువస్తోంది.

ముగింపు -- విశ్వాసంతో ముందుకు సాగుతున్న కొల్లూరు

కొల్లూరు భూముల వ్యవహారం ఇప్పుడు ఒక కీలక దశలో ఉంది. ప్లాట్ యజమానుల ఐక్యత, మెసారా ఇన్‌ఫ్రాపై పెరుగుతున్న విశ్వాసం ఈ సమస్యకు కొత్త దిశను చూపుతున్నాయి.

చట్టబద్ధత, నమ్మకం, సమిష్టి పోరాటం -- ఈ మూడు అంశాలు కలిసి పరిష్కారానికి దారి తీస్తున్నాయి. ఈ మార్గంలో ముందుకు సాగుతున్న కొల్లూరు ఉద్యమం త్వరలోనే స్పష్టమైన ఫలితాలను అందుకుంటుందనే ఆశలు వ్యక్తమవుతున్నాయి.

## కేశవ్ కాలేజీ విద్యార్థికి జాతీయ స్థాయిలో ప్రశంసలు




హైదరాబాద్ నారాయణ గూడ లోని కేశవ్ మెమోరియల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కామర్స్ అండ్ సైన్సెస్ డిగ్రీ కాలేజీ విద్యార్థినికి జాతీయ స్థాయి ప్రశంసలు లభించాయి. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెడుతున్న వేళ, కేంద్ర వార్షిక బడ్జెట్ మీద అవగాహన కల్పించేందుకు దేశ వ్యాప్తంగా కాలేజీ విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ దఫ దఫాలుగా స్క్రీనింగ్ పోటీలు జరిపారు. అందులో సెలక్ట్ అయిన విద్యార్థులకు కన్హా శాంతివనం కేంద్రంగా శిబిరం నిర్వహించారు. వందలాది విద్యార్థులకు మాక్ పార్లమెంటు నిర్వహించి కేంద్ర బడ్జెట్ , నారీ శక్తి మీద ప్రసంగించేలా అవకాశం ఇచ్చారు. ఈ జాతీయ స్థాయి పోటీలలో కేశవ్ మెమోరియల్ డిగ్రీ కాలేజీ లో బీబీఏ చదువుతున్న యలమంచిలి కావ్యశ్రీ రత్న టాప్ జాబితాలో స్థానం సంపాదించింది. నిర్దిష్ట సమయంలో నారీ శక్తి అంశం మీద చక్కటి ప్రజంటేషన్ అందించి కేంద్ర ప్రభుత్వ అధికారుల ప్రశంసలు పొందారు. తమ కాలేజీ తరపున విశిష్ట గుర్తింపు సంపాదించిన కావ్యశ్రీ కి కాలేజీ కార్యదర్శి డాక్టర్ అన్నదానం సుబ్రహ్మణ్యం, ప్రిన్సిపాల్ డాక్టర్తి స్రవంతి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మాధురి అభినందనలు అందించారు.

## చైతన్యవంతంగా అరైవ్ అలైవ్..!!




నల్లగొండ (బిఎస్ఎస్): ఏ ఒక్కరూ రోడ్డు ప్రమాదాలలో మరణించకుండా ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడం అనే లక్ష్యంతో రాష్ట్ర పోలీస్ శాఖ అరైవ్ అలైవ్ అనే రోడ్డు భద్రత ఉద్యమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు.. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యం తో రోడ్డు భద్రత పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎస్పీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా వారం రోజులపాటు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ నివేదిత లక్షాది తో కలిసి ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణలో బాధ్యతగా ఉంటామని సమావేశానికి హాజరైన వారితో ప్రతిజ్ఞ చేయించారు... ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తూ సీనియర్ సిటిజన్స్ కు కొంత మందికి హెల్మెట్ అందించారు.

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు సంబంధించి ఏ ఒక్కరు ప్రాణాలు కోల్పోవద్దు, ప్రజల ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశ్యంతో అన్ని శాఖల సమన్వయంతో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## బాధిత మహిళకు అండగా ఉంటామని హామీ




విశాఖలో ఆర్ అండ్ బి జంక్షన్ వద్ద గల భీమ్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న శ్రీవాణి అనే మహిళను ఆమె భర్త కొల్లి రామనాయుడు కిరాతకంగా హింసించి రక్తం వచ్చినట్టు కొట్టి,ఆమెపై దాడి చేశాడు.ఈ విషయం తెలుసుకున్న ఆమె కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకొని ఆమెను విశాఖ కేజీహెచ్ కు తరలించారు.ప్రస్తుతం ఆమె కేజీహెచ్ లో ఐసీయూలో వైద్యం పొందుతుంది. ఈ విషయం తెలుసుకున్న విశాఖ జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలు, విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీ పరిశీలకురాలు పేడాడ రమణి కుమారి వైసిపి మహిళా నేతలతో కలిసి సోమవారం కేజీహెచ్ లో వైద్యం తీసుకుంటున్న ఆమెను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య వివరాలను,ఆమెకు అందిస్తున్నటువంటి వైద్య సదుపాయాలు గూర్చి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విశాఖ సిపి కార్యాలయంలో విశాఖ సిపి శంక బ్రత బాగ్చిను నేరుగా కలిసి బాధిత మహిళకు జరిగిన అన్యాయాన్ని వివరించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని సిపికు వివరించి,కిరాతక భర్త పై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసారు. అనంతరం పేడాడ రమణి కుమారి మాట్లాడుతూ విశాఖలో గల ఆర్ డబి జంక్షన్ వద్ద భీమ్ నగర్ లో నివాసం ఉంటున్న శ్రీవాణి అనే మహిళకు 2021 వ సంవత్సరంలో కొల్లి రామనాయుడు అనే వ్యక్తితో వివాహం జరిగిందని,వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు .

## సీఎం చంద్రబాబుతో గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ చైర్మన్ దోర్జే గ్యాంబా భేటీ

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ చైర్మన్ పి దోర్జే గ్యాంబా సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ, సమర్ధ నీటి నిర్వహణ చర్యలు గురించి దోర్జే గ్యాంబాకు ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలోని నదీపరివాహక ప్రాంతాల్లో అవేర్ సంస్థ ద్వారా జల వనరుల వివరాలు రియల్ టైమ్‌లో నమోదు చేస్తున్నట్టు తెలిపారు. వరద జలాలను సద్వినియోగం చేసుకుంటున్న తీరును, నదుల అనుసంధానంపై రూపొందించిన ప్రణాళికల గురించి వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దవాగు ప్రాజెక్టు సమస్యపై చర్చించారు. గత సీజన్లో పెద్దవాగు పొంగి కట్ట తెగడంతో రెండు రాష్ట్రాల్లోనూ వరదలు సంభవించాయని, ఈ కారణంగా ప్రజలు ఇబ్బంది పడిన విషయం ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. పెద్దవాగు ప్రాజెక్టు కట్టను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్రంతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు దోర్జే గ్యాంబాకు సీఎం తెలిపారు.



## పెంచలకోన దేవస్థానం ఈవో గా కోవూరు జనార్దన్ రెడ్డి

### బ్రహ్మోత్సవాల సమయంలో ఈవో సెలవు



నెల్లూరు జిల్లా రాపూరు(బిఎన్ఎస్): –నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోన దేవస్థానం ఇంచార్జి ఈఓ గా కోవూరు జనార్దన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.. ఇక్కడ ఈఓ గా పని చేస్తున్న పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సెలవు పెట్టి వెళ్లడంతో జిల్లా దేవాదాయ శాఖ ఏసీ కోవూరు జనార్దన్ రెడ్డి ని ఇంచార్జి ఈఓ గా నియమించారు..దింతో ఆయన పెంచలకోన కు చేరుకొని లక్ష్మీ నరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవారు,ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన ఇంచార్జి ఈఓ గా బాధ్యతలు స్వీకరించారు.బ్రహ్మోత్సవాలు సమయంలో ఈ.ఓ.సెలవుపై వెళ్లడంతో రాజకీయ ఒత్తిడి ఏ విధంగా ఉందొ రాపూరు మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# మైదుకూరు ప్రజల సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి ఎమ్మెల్యే పుట్టా



కడపజిల్లా(బిఎన్ఎస్)ఏప్రిల్ 13:మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ,ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అర్జీల స్వీకరణ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ వ్యక్తిగత,సామాజిక, అభివృద్ధి సంబంధిత పలు సమస్యలను ఎమ్మెల్యే పుట్టా కు అర్జీల రూపంలో విన్నవించారు, ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. న్యాయబద్ధమైన సమస్యల విషయంలో అక్కడిక్కడే సంబంధిత శాఖఅధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.బాధితుల సమస్యలను అధికారులు సమర్థంగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టా స్పందించిన తీరు,సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవడం పట్ల ప్రజల్లో సంతృప్తి వ్యక్తమైంది.తమ సమస్యలకు తక్షణ స్పందన లభించడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు,కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వినిపించారు. ఈ కార్యక్రమం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పుట్టా చూపుతున్న కట్టుబాటును మరోసారి రుజువు చేసిందని పలువురు అర్జీ బాధితులు ఆనందాన్ని వ్యక్తం చేశారు...

# గచ్చిబౌలిలో గంజాయి ముఠా అరెస్ట్



గచ్చిబౌలి:(బిఎన్ఎస్ మీడియా): నగరంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ముఠాను శేరిలింగంపల్లి ఎస్ఓటీ మరియు గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేశారు. గచ్చిబౌలి పరిధిలోని నానక్‌రామ్‌గూడలో గంజాయి విక్రయిస్తున్నట్లు అందిన పక్కా సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టయిన వారిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రేమానంద్ మల్లిక్ మరియు క్యాబ్ డ్రైవర్ విశాల్ ఉన్నారు. వీరి వద్ద నుంచి మూడు ప్యాకెట్లలో దాచిన 2.6 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల విచారణలో, నిందితులు ఒడిశాకు చెందిన రాఘవేంద్ర వద్ద నుంచి గంజాయి సేకరించి హైదరాబాద్ నగరంలో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న రాఘవేంద్ర మరియు ఆకాష్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

అరెస్టయిన నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు"152"ఫిర్యాదులు



కడపజిల్లా(బిఎన్ఎస్)ఏప్రిల్ 13:ప్రజా ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యతతో నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో పరిష్కరించాలంటూ జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ తెలిపారు.ఈ క్రమంలో ఇవాళ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని,జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు.ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.మొత్తం 152 ఫిర్యాదులు ప్రజా ఫిర్యాదులు వచ్చాయన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నచ్చికేత్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు.చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.బాధితులకు న్యాయం అందేలా చర్యలు

తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.చట్ట పరిధిలో న్యాయం చేస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు.అలాగే ప్రజా ఫిర్యాదుదారులకు ఎస్పీ నచ్చికేత్ తెలుపుతూ పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నామని,ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తామని ఫిర్యాది బాధితులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు.వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలోపరిష్కరించాలని ఆయా పోలీసు అధికారులకు ఆదేశించారు.ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్,తదితరులు పాల్గొన్నారు...

# కండలేరు డ్యామ్ నూతన ఎస్సైగా కే.లక్ష్మీ భవాని బాధ్యతలు



నెల్లూరు జిల్లా రాపూరు(బి.యన్.యస్):– నెల్లూరు జిల్లాలోని రాపూరు మండలంలోని కండలేరు డ్యామ్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా కామినేని లక్ష్మీ భవాని సోమవారం బాధ్యతలు స్వీకరించారు.. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.. అసాంఘిక కార్యక్రమాలు. జూదం. అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారి స్తామన్నారు.. రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు... ఇక్కడ ఇదివరకు పనిచేసిన ఎస్సై రామకృష్ణ బిట్రగుంట పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు.

# ఊరూరా అరైవ్ -- అలైవ్ గ్రామ సభలు



నిజామాబాద్, ఏప్రిల్ 13 : రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ ల అధ్యక్షతన అరైవ్ -- అలైవ్ కార్యక్రమం అమలుపై గ్రామ సభలు నిర్వహించారు. ఇందులో భాగంగానే ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో జరిగిన గ్రామ సభలో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేసేలా కలెక్టర్ సమక్షంలో అంగన్వాడి కార్యకర్త, ఆశా వర్కర్, ఇతర గ్రామ పెద్దలతో కూడిన తొమ్మిది మంది సభ్యులు గల రోడ్ సేఫ్టీ కమిటీని ఎన్నుకున్నారు. రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశంలో, రాష్ట్రంలో లెక్కకు మిక్కిలి రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఫలితంగా అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు నియంత్రించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ స్థాయి అత్యున్నత అధికారులు ప్రజల్లో అవగాహనను పెంపొందిస్తూ వారిని భాగస్వాములు చేసేందుకు అరైవ్ -- అలైవ్ పేరిట కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాల ఔన్యత్యాన్ని గుర్తిస్తూ ప్రతి ఒక్కరూ భాగస్వాములై, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తమవంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. హెల్మెట్ ను భారంగా భావించకూడదని, ప్రమాద సమయాలలో ప్రాణాలను రక్షించే శిరస్త్రాణంను ద్విచక్ర వాహనదారులు తప్పక ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు విధిగా సీట్ బెల్టు ధరించాలని హితవు పలికారు. ట్రాఫిక్ నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి చేయకూడదని సూచించారు. ఈ విషయాలపై వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకుని విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ పెద్దలకు మార్గనిర్దేశం చేశారు. కాగా, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో క్షతగాత్రులకు తక్షణ సహాయం అందించేందుకు చొరవ చూపాలని అన్నారు. ఈ తరహా చొరవ చూపిన వారికి ప్రభుత్వం రహ్–వీర్ కింద 25 వేల రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేస్తుందని తెలిపారు. క్షతగాత్రులకు సహాయపడితే ఏమైనా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమోననే అపోహలను విడనాడి, విలువైన నిండు ప్రాణాలను కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా గ్రామ సభలో పలు తీర్మానాలు చేశారు. వచ్చే నెల మే 1వ తేదీ నుండి గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడాలని, గంజాయి, మత్తు పదార్థాలను విక్రయించే వారి సమాచారాన్ని అందించిన వారికి తగిన పారితోషికం అందిస్తూ వారి పేర్లను గోప్యంగా ఉంచాలని, గ్రామంలో ప్రతి ఒక్కరు తప్పక హెల్మెట్ ధరించాలని, రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని, శబ్ద కాలుష్యాన్ని కలిగించే డీ.జేలను నిషేధించాలని ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ కిరణ్ అధ్యక్షత వహించగా, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ దుర్గాప్రమీల, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు, ఎంపీడీఓ శివాజీ, తహసిల్దార్ సత్యనారాయణ, ఎం.పీ.ఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ, ఎం.వీ.ఐ రాహుల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మురళి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రి లో కలెక్టర్ తనిఖీలు



నల్లగొండ (బీఎన్ఎస్) : గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాల బారిన పడిన వారికి మెరుగైన చికిత్స అందించి ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లోని మత్తు విముక్తి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ రోగులకు అందిస్తున్న సౌకర్యాలు, చికిత్స విధానం, కౌన్సెలింగ్, మందుల పంపిణీ వంటి అంశాలను పరిశీలించి తగు సూచనలు చేసారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారూ ఆ అలవాట్ల నుంచి బయటపడేందుకు జిల్లాలో త్వరలోనే ప్రత్యేక డీ–అడిక్షన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు.. కుటుంబ, వ్యక్తిగత సమస్యల తో ఆవు సరదాగా చేసుకున్న మద్యం, గంజాయి వంటి వాటివల్ల జీవితాలు నాశనమవుతాయని అందుకే వాటికి దూరంగా ఉండి కుటుంబని, సమాజానికి తోడ్పాటు అందించాలని అన్నారు..

# మల్లంపేట పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి



ఒంగోలు (బీఎన్ఎస్) : మల్లంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.11 లక్షల వ్యయంతో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దాత వడ్లమూడి భూపాల్ ను అభినందిస్తూ., సీఎం చంద్రబాబు పిలుపు మేరకు పి4 లోభాగంగా ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు అవకాశం ఉన్న మరింత మంది ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక కంప్యూటర్ ల్యాబ్ ల ఏర్పాటుతో ప్రైవేటుకు ధీటుగా విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నారశెట్టి పాపారావు, యువ నాయకులు డా. కడియాల లలిత్ సాగర్ పలువురు పాల్గొన్నారు.

# మైదుకూరులో కస్తూర్బా జూనియర్ కాలేజీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా



కడపజిల్లా(బిఎన్ఎస్) ఏప్రిల్ 13: అభివృద్ధి,విద్యాప్రగతి పట్ల అంకితభావంతో నిరంతరం కృషి చేస్తూ మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మించబడిన కస్తూర్బా జూనియర్ కాలేజీ భవనాన్ని ఇవాళ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పుట్టా మాట్లాడుతూ..సుమారు1.35 కోట్ల వ్యయంతో నిర్మించబడిన, ఈనూతన భవనం ఆధునిక సౌకర్యాలతో విద్యార్థులకు అనుకూలంగా రూపుదిద్దుకోవాలని తెలియజేశారు.అలాగే విశాలమైన తరగతి గదులు, సరైన మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యాసానికి అనువైన వాతావరణంతో ఈ కాలేజీ భవనం మైదుకూరు ప్రాంత విద్యా రంగంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకనుంది అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా నగర స్థాయి విద్యను అందుకునేలా ఈ నిర్మాణం దోహదపడుతుందని ఎమ్మెల్యే పుట్టా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా భవన నిర్మాణాన్ని నాణ్యతతో,సమయానికి పూర్తి చేసిన కాంట్రాక్టర్ ఆకుల కృష్ణయ్యనుహృదయపూర్వకంగా అభినందించారు. అలాగే జిల్లా విద్యా శాఖ అధికారి షంషుద్దీన్ కృషిని ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఆయన తీసుకుంటున్న చర్యలు ఆదర్శప్రాయమని కొనియాడారు.విద్యారంగం బలోపేతం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

# స్కేటింగ్ లో సత్తా చాటిన బేతని స్కూల్ విద్యార్థులు

## విద్యార్థులను అభినందించిన బేతని పాఠశాల ప్రిన్సిపాల్ పి సునీత....



మధురవాడ బి ఎన్ ఎస్ న్యూస్: పి ఎం పాలెం సమీపంలో బేతని స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న జి.ఇషాంత్,9 వ తరగతి చదువుతున్న బి.సేవిత హర్షిణి స్కేటింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇటీవల కొమ్మాది లో సిల్వర్ ఓక్స్ స్కూల్ లో నిర్వహించిన రెండోవ ఇంటర్ స్కూల్ స్కేటింగ్ పోటీలలో కళ్యాణ్ రోలర్ స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులిద్దరూ అండర్ 12 కేటగిరీ లో 7 వ తరగతి చదువుతున్న జి ఇషాంత్ రెండో స్థానంలో విజయం సాధించి సిల్వర్ మెడల్ సాధించగా, అండర్ 14 కేటగిరీలో 9 వ తరగతి చదువుతున్న బి సేవిత హర్షిణి మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ సాధించుకున్నారు.ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను సోమవారం నాడు బేతని పాఠశాల ప్రిన్సిపాల్ పి సునీత అభినందించారు. ఇటువంటి విజయాలను మరెన్నో కైవసం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆమె కోరారు.అదే విధంగా కళ్యాణ్ రోలర్ స్పోర్ట్స్ అకాడమీ కోచ్ లు కె కళ్యాణ్, వి రవి కుమార్ లు క్రీడాకారులను అభినందనలు తెలియజేశారు.

# యం.పి.ని కలిసిన తెదేపా యువనేత



నెల్లూరు జిల్లా రాపూరు(బి.యన్.యస్):– నరసరావుపేట యం.పి.లవు కృష్ణదేవరాయలును నెల్లూరు జిల్లా రాపూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లకదుపు నరేంద్ర యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతి కి చట్టబద్ధత తీసుకొని వచ్చినందున టీడీపీ పార్లమెంటరీ టీమ్ కు శుభాకాంక్షలు తెలియచేశారు. తెలుగుదేశం పార్టీ ని యువతలోకి పెద్ద ఎత్తున తీసుకొని వెళ్లాలని నరేంద్ర యాదవ్ కు ఎంపీ క్రిష్ణ దేవరాయలు సూచించారు.

# లాజిస్టిక్ హబ్ గా శ్రీకాకుళం : కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**- పెద్దపాడు జాతీయ రహదారి వరద సమస్యకు శాశ్వత పరిష్కారం**

**- 4 కోట్ల 64 లక్షల నిధులతో కల్వర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి.**



శ్రీకాకుళం (బీఎన్ ఎస్ ): ఏప్రిల్ 13 : కనెక్టివిటిని పెంచడం ద్వారా లాజిస్టిక్ హబ్ గా శ్రీకాకుళం ను మార్చుతున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం నాడు శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న పెద్దపాడు దగ్గర చెన్నై కలకత్తా నగరాలను కలిపే కీలకమైన జాతీయ రహదారిలో.. కల్వర్ట్ నిర్మాణానికి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి శంకుస్థాపన చేశారు. రూ 4 కోట్ల 64 లక్షల నిధులతో ఏర్పాటు చేస్తున్న ఈ కల్వర్ట్ ను రెండు నెలల్లోగా పూర్తి చెయ్యాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను ఆదేశించారు.

లాజిస్టిక్ హబ్ గా శ్రీకాకుళం జిల్లాను మార్చుతున్నామని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. పోర్ట్ కనెక్టివిటి పెంచితే దానికి సంబంధించిన సంస్థలు, ఎయిర్ పోర్ట్ రవాణా అందుబాటులో ఉంచితే ఐ.టి సెక్టార్ జిల్లాకు సమీపంలో అభివృద్ధి చెందుతాయని. ఆ దిశగా తమ కార్యాచరణ అమలు చేసుకుంటూ వెళ్తున్నామని స్పష్టం చేశారు.

హైవే పై సరైన కల్వర్టు నిర్మాణం లేక స్థానికులకు, వివిధ సంస్థల యాజమాన్యాలకు వర్షాకాలం సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఈ దీర్ఘకాలిక సమస్యకు.. తాత్కాలిక పరిష్కారం కాకుండా.. శాశ్వతంగా ఇబ్బంది లేకుండా చేసేందుకు తాను అనేక ప్రయత్నాలు చేసానని రామ్మోహన్ నాయుడు అనారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి దృష్టిలో సమస్య తీవ్రతను ఉంచి.. నిధుల విడుదల దిశగా విజయం సాధించామని అన్నారు. రెండు నెలల్లోనే పూర్తి చేసి.. శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని రామ్మోహన్ నాయుడు అన్నారు.

# కలెక్టరేట్ లో చలివేంద్రం ప్రారంభించిన కలెక్టర్



గుంటూరు (బీఎన్ఎస్) కలెక్టరేట్ ఆవరణలో చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి ప్రారంభించారు. పీజీఆర్ఎస్ కు విచ్చేసిన దరఖాస్తుదారులకు మజ్జిగ కూడా పంపిణీ చేశారు. వేసవి ఎండలు దృష్ట్యా కలెక్టరేట్ అవరణ లోని వివిధ శాఖల కార్యాలయాలకు వచ్చే సందర్శకుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి సోమవారం చలివేంద్రంలో నీరు, మజ్జిగ పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. వేసవి ఎండలు తీవ్రత దృష్ట్యా రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ జారీ చేసిన ఆరోగ్య భద్రత సూచనలు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా పాటించాలన్నారు.

### భోగాపురం వరకు మెట్రో

# ఐటీ సెజ్ కు అనుసంధానించాలి

### ఎండీ రామకృష్ణారెడ్డితో గంటా



భీమిలి ,బిఎన్ఎస్ : రుషికొండ ఐటీ సెజ్ కు మెట్రో సేవలు అందించాలని.. భోగాపురం వరకూ పొడిగించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. విశాఖ వచ్చిన మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డి సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని మెట్రో గురించి చర్చించారు. కొమ్మాది వరకు ప్రతిపాదించిన మెట్రో ను భోగాపురం వరకు పొడిగిస్తే ఎయిర్ పోర్టు యూజర్స్ కు ఉపయోగపడడంతో పాటు ఆ ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని గంటా అభిప్రాయపడ్డారు. రోడ్డు సౌకర్యం సహా మెట్రో కూడా అందుబాటులో ఉంటే విశాఖ నుంచి భోగాపురం వెళ్లే ప్రయాణికులు రాకపోకలు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. రుషికొండలో కాగ్నిజెంట్, యాక్సెంచర్, టీసీఎస్ వంటి అంతర్జాతీయ ఐటీ సంస్థలు ఏర్పాటు కానుండడంతో మెట్రో లైన్ ను ఆ ప్రాంతానికి అనుసంధానిస్తే ఐటీ ఉద్యోగులకు మేలు జరుగుతుందన్నారు. విశాఖలో 4 కారిడార్ల కింద మొత్తం 76.90 కిలో మీటర్ల మెట్రోను ప్రతిపాదించినట్టు రామకృష్ణారెడ్డి వెల్లడించారు. మొదటిదశలో రూ. 11,498 కోట్లతో 46.23 కిలో మీటర్ల లైన్ నిర్మిస్తున్నామన్నారు. సుమారు 100 ఎకరాల భూ సేకరణ కోసం రూ. 882 కోట్లు వెచ్చిస్తున్నామని తెలియజేశారు. నేషనల్ హైవే మీదుగా 10 ఫ్లయ్ ఓవర్లు నిర్మించడం ద్వారా ట్రాఫిక్ కష్టాలు అధిగమించవచ్చని చెప్పారు.

## ఎస్‌డబ్ల్యూపీసీ కార్యకలాపాల పరిశీలన ఎంపిడిఓ



అనకాపల్లి జిల్లా,ఏప్రిల్ 13 పాయకరావుపేట : పి ఎల్ పురం గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్‌డబ్ల్యూపీసీ కార్యకలాపాలను సోమవారం ఎంపీడీఓ ఏ.లవరాజు పరిశీలించారు.కార్యక్రమాల అమలు తీరును సమీక్షిస్తూ సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు,పారిశుధ్య చర్యలు,ప్రజలకు అందుతున్న సేవలపై ఎంపీడీఓ వివరాలు అడిగి తెలుసుకున్నారు.పనులు మరింత సమర్ధవంతంగా నిర్వహించి,ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ,ఎంపీటీసీ,గ్రామస్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో స్త్రీ శక్తి కార్యక్రమం



నారీ శక్తివందన ఆదినీయంలో భాగంగా మహిళా సాధికారత సమాన హక్కులు మరియు స్వీయ రక్షణ పై అవగాహన కార్యక్రమం తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ .పి. శ్రీవాణి మాట్లాడుతూ మహిళల ప్రాధాన్యత సమాజంలోని వారి పాత్ర మరియు స్వాలంబన పై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి అని విద్యతో పాటుగా " నారీ శక్తి వందనాదినియంలో" భాగంగా చట్టసభల్లో వారి యొక్క ప్రాధాన్యత ఎక్కువగా ఉండే విధంగా మరియు నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అలాగే స్థానిక సచివాలయ సిబ్బంది జీ.గురునాధ రావు (వెల్ఫేర్ సెక్రటరీ ),కళ్యాణరావు (వెల్ఫేర్ సెక్రటరీ) కార్యక్రమంలో పాల్గొని మహిళలకు తగిన ప్రోత్సాహం లభించినప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తారు అనడం అతిశయోక్తి కాదు గడిచిన దశాబ్దంలో అన్ని రంగాల్లో మహిళలు ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ పై విధంగా తెలిపారు.

అలాగే కళాశాల అధ్యాపకులు డాక్టర్.ఆర్ జయప్రకాష్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని మహిళలు అన్ని అవకాశాలను అందిపించుకోవాలని సూచించారు..అదేవిధంగా ఎం. నాగరాజు మాట్లాడుతూ మహిళా బిల్లు సాధించడంలో ఎదుర్కొన్న సవాలను విపులంగా వివరిస్తూ ప్రతి రంగంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడు సామాజికంగా రాజకీయ పరంగా మహిళలు రాణించగలరని తెలిపారు. చివరగా విద్యార్థిని విద్యార్థులు విద్యతో పాటు విలువలు కూడా పాటిస్తూ మంచి పౌరులుగా ముందుకు నడవాలని సూచించారు.

# పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా

**రూ. 5.92 కోట్ల విలువైన చెక్కుల పంపిణీ.**

**నిజామాబాద్ రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత.**



నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 591 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ఈ పంపిణీని చేపట్టారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లోనూ సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత రాష్ట్రం అప్పుల కష్టాల్లో ఉన్నప్పటికీ, పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. షాదీ ముబారక్: 404 మంది లబ్ధిదారులకు రూ40446864 , కళ్యాణ లక్ష్మి: 187 మంది లబ్ధిదారులకు రూ. 1,8721692 మొత్తంగా దాదాపు రూ. 59168556 విలువైన చెక్కులను అందజేయడం జరిగిందని వివరించారు.

పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు మాట్లాడుతూ, ప్రజా పాలనలో అప్రతిహతంగా అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే కీలకమైన హామీలను నెరవేర్చిందని గుర్తు చేశారు. కేవలం మాటలు చెప్పడం కాదు, చేతల్లో చూపిస్తున్న ప్రభుత్వం మాది.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్నాయి. వీటికి తోడు ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, యువతకు ఉద్యోగాల కల్పన మరియు సన్నబియ్యం పథకాలతో ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం.

ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, గడుగు గంగాధర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, బొబ్బిలి రామకృష్ణ, నగర మేయర్ ఉమారాణి, చీఖణూ చైర్మన్ కేశ వేణు, స్థానిక కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతరలో అల్లరి చేస్తే అరెస్ట్ తప్పదు!

**భక్తుల భద్రతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు.**

**నియంత్రణ తప్పితే ఉపేక్ష ఉండదు: అడిషనల్ ఎస్పీ నవజ్యోతి మిశ్రా.**




చింతపల్లి:-ఏప్రిల్ 13: చింతపల్లి కేంద్రంలోని మన్య ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి జాతర సందర్భంగా భక్తుల భద్రతకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి సబ్‌డివిజన్ అడిషనల్ ఎస్పీ నవజ్యోతి మిశ్రా హెచ్చరించారు.

జాతరలో అల్లరి, అసభ్య ప్రవర్తన, ఈవ్‌టీజింగ్, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం, భక్తులను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. సోమవారం చింతపల్లి అడిషనల్ ఎస్పీ కార్యాలయంలో స్థానిక సీఐ ఎం. వినోద్‌బాబుతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ముత్యాలమ్మ అమ్మవారి దర్శనానికి వివిధ గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఆలయ పరిసరాలు, ప్రధాన కూడళ్లు, జాతర ప్రాంతమంతా ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల భద్రత కోసం మఫ్టీ పోలీసులు, ప్రత్యేక నిఘా బృందాలను రంగంలోకి దింపినట్లు వెల్లడించారు.

జాతర ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరిగే వారిపై నిరంతర నిఘా ఉంటుందని, అల్లరి మూకలను వెంటనే అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళలు, చిన్నారులతో వచ్చే కుటుంబాల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.

వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడం, నిద్రమత్తులో లేదా అతివేగంతో ప్రయాణించడం మానుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, అతివేగ డ్రైవింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. గతంలో జరిగిన ప్రమాదాలను గుర్తుచేస్తూ క్షణిక నిర్లక్ష్యం కుటుంబాలను విషాదంలోకి నెట్టేస్తుందని హెచ్చరించారు. జాతర ఆనందాన్ని ప్రమాదాలతో మసకబార్చుకోవద్దని యువతకు ఆయన సూచించిన , భక్తులు పోలీసులకు సహకరించి జాతరను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని కోరారు.

# పూర్వ విద్యార్థి సేవాభావం... ఏపీఆర్ కళాశాలకు లక్ష రూపాయల విరాళం.




చింతపల్లి: బిఎన్ఎస్ : చింతపల్లి ఏపీఆర్ కళాశాల పూర్వ విద్యార్థి, తెలుగు శాఖాధిపతి జిల్లాప్రొఫెసర్ డాక్టర్ జర్ర అప్పారావు తన పూర్వ విద్యాసంస్థ అభివృద్ధికి చేయూతనిస్తూ రూ.1 లక్షల చెక్కును పూర్వ విద్యార్థుల సంఘానికి అందజేశారు. కళాశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఈ విరాళాన్ని అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన జీవితానికి మార్గదర్శకత్వం చూపిన గురువులను, చదువుకున్న కళాశాలను ఎప్పటికీ మరువలేనని తెలిపారు. ఎంత చేసినా వారి ఋణం తీర్చుకోలేమని పేర్కొన్నారు. తనను ఉన్నత స్థాయికి చేర్చిన పూర్వ అధ్యాపకులను సన్మానించి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

కళాశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థిగా తన బాధ్యతగా ఈ చిన్న సహాయం అందజేస్తున్నానని, భవిష్యత్తులో కూడా తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ కన్వీనర్ ప్రిన్సిపాల్ రామేశ్వరం, సభ్యులు యు.వి. గిరి, కుడుముల వెంకటరమణ, జి. పద్మనాభం, జి. మోహనరావు, సి.హెచ్. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



# సినిమా న్యూస్



## తలైవర్-173’ విషయంలో షాకింగ్ ట్విస్ట్




సూపర్ స్టార్ రజినీకాంత్ వయసు పెరుగుతున్నా తన వేగాన్ని ఏమాత్రం తగ్గించడం లేదు. వరుస పెట్టి సినిమాలు అనౌన్స్ చేస్తూ కుర్ర హీరోలకు గట్టి పోటీనిస్తున్నారు. ప్రస్తుతం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో ‘జైలర్-2’ షూటింగ్‌లో బిజీగా ఉన్న తలైవర్, తన 173వ ప్రాజెక్ట్ కూడా లైన్‌లో పెట్టారు. అయితే, ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికరమైన ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. మొదట ఈ చిత్రానికి ‘డాన్’ ఫేమ్ సిబి చక్కవర్తి దర్శకత్వం వహిస్తారని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ, ఏమైందో ఏమో కానీ.. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ నుంచి ఆయన తప్పుకున్నట్లు తెలుస్తోంది. అంతకంటే ముందు సుందర్ సి పేరు కూడా వినిపించినా, ఆయన కూడా ఈ రేసులో లేరు. ఇలా వరుసగా దర్శకులు మారుతుండటంతో సినిమా అసలు పట్టాలెక్కుతుందా? లేదా? అని అభిమానులు కాస్త కంగారు పడ్డారు. అసలు ఈ ప్రాజెక్ట్ వస్తుందా? లేదా అని అయోమయంలో ఉన్నారు. ఈ క్రమంలోనే ‘ఓ మై కడవులే’ చిత్రంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ డైరెక్టర్ అశ్వత్ మరిముత్తు పేరు ఇప్పుడు బలంగా వినిపిస్తోంది.

తాజాగా, ఓ ఇంటర్వ్యూలో అశ్వత్ మాట్లాడుతూ.. తాను ఇప్పటికే రజినీకాంత్‌కు ఒక అద్భుతమైన కథను వినిపించానని, అది సూపర్ స్టార్‌కు బాగా నచ్చిందని చెప్పారు. అశ్వత్ చెప్పిన కథలోని కొత్తదనం, ఆయన మేకింగ్ స్టైల్ రజినీని ఫిదా చేశాయట. దీంతో తలైవర్-173 బాధ్యతలను అశ్వత్‌కే అప్పగించాలని మేకర్స్ దాదాపు ఫిక్స్ అయినట్లు సమాచారం. ఒకవైపు కొత్త దర్శకుడి రాకతో సినిమాపై ఆసక్తి పెరిగినా, మరోవైపు ఈ మార్పులు చూస్తుంటే ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందోనన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. త్వరలోనే ఈ కాంబినేషన్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. రజినీకాంత్ ఎనర్జీకి, అశ్వత్ మరిముత్తు కొత్త ఆలోచనలు తోడైతే బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. కాగా.. ఈ ప్రాజెక్ట్‌లో రజినీకాంత్ హీరోగా నటిస్తుండగా.. కమల్ హాసన్ నిర్మాణ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## అలాంటి పాత్రలు చేసి నీ స్థాయి తగ్గించుకోవద్దు





టాలీవుడ్‌లో ‘సీతారామం’ సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేసిన మృణాల్ ఠాకూర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తొలి మూవీతోనే ‘సీత’గా తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ భామ, ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతోంది. తాజాగా, అడివి శేష్‌తో కలిసి నటించిన ‘డెకాయిట్’ చిత్రం మంచి విజయాన్ని అందుకోవడంతో, ఈ మూవీ సక్సెస్ మీట్‌ను చిత్రబృందం ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన స్టార్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ మృణాల్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. మృణాల్ నటనపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆమెను సాదాసీదా నటిగా కాకుండా, భారతీయ చిత్ర పరిశ్రమలోని లెజెండరీ నటీమణులతో పోల్చడం అందరినీ ఆశ్చర్యపరిచింది. “మృణాల్ ఒక అద్భుతమైన నటి. ఆమెలో ఒక ప్రత్యేకమైన గ్రేస్ ఉంది. గతంలో మనల్ని అలరించిన స్మిత పాటిల్, మధుబాల వంటి లెజెండరీ హీరోయిన్ల తరహాలో మృణాల్ కనిపిస్తుంది.

అలాంటి గొప్ప నటీమణులు చాలా అరుదుగా ఉంటారు” అని నాగ్ అశ్విన్ కొనియాడారు. కేవలం పొగడ్తలతోనే సరిపెట్టకుండా, మృణాల్‌కు ఒక విలువైన సూచన కూడా ఇచ్చారు నాగ్ అశ్విన్. “నువ్వు చాలా గొప్ప స్థాయి ఉన్న నటివి. కాబట్టి చిన్న చిన్న పాత్రలు లేదా ప్రాధాన్యత లేని సాధారణమైన క్యారెక్టర్లు చేసి నీ స్థాయిని తగ్గించుకోవద్దు. ఎప్పటికీ గుర్తుండిపోయే గొప్ప పాత్రలనే ఎంచుకోవాలని నేను కోరుకుంటున్నాను” అని ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒక స్టార్ డైరెక్టర్ ఇలా బహిరంగంగా ఒక హీరోయిన్ కెరీర్ పట్ల శ్రద్ధ చూపడం నెట్టింట వైరల్ అవుతోంది. నాగ్ అశ్విన్ చేసిన ఈ కామెంట్స్‌కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ అవుతున్నాయి. మృణాల్ అభిమానులు ఆయన మాటలతో ఏకీభవిస్తూ, ఆమె నిజంగానే ఈ తరం మధుబాల అని కామెంట్స్ చేస్తున్నారు. ‘సీతారామం’ తర్వాత మృణాల్ తన పాత్రల ఎంపికలో ఎంతో జాగ్రత్త వహిస్తోంది. ఇప్పుడు నాగ్ అశ్విన్ ఇచ్చిన సలహాతో ఆమె భవిష్యత్తులో మరిన్ని లెజెండరీ పాత్రలు చేసే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం ‘డెకాయిట్’ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్న మృణాల్, నాగ్ అశ్విన్ ప్రశంసలకు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

## ‘గోపీచంద్-33’ సినిమాకు పవర్ ఫుల్ టైటిల్

మాచో స్టార్ గోపీచంద్, వైవిధ్యభరితమైన చిత్రాల దర్శకుడు సంకల్ప్ రెడ్డి కాంబినేషన్‌లో ఒక భారీ ప్రాజెక్ట్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ‘గోపీచంద్-33’ అనే వర్కింగ్ టైటిల్‌తో పిలవబడుతున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రానికి ‘భరతవర్ష’ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ చిత్రబృందం ఒక గ్లింప్స్ వీడియోను విడుదల చేసింది. ‘సగా ఆఫ్ షలే’ పేరుతో వచ్చిన ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ప్రేక్షకులకు గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఈ గ్లింప్స్ వీడియోలో గోపీచంద్‌ను ఒక యుద్ధ వీరుడిలా చాలా పవర్‌ఫుల్‌గా చూపించారు. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. ముఖమంతా రక్తంతో నిండిపోయి, వేట కత్తితో శత్రువులను చీల్చి చెండాడుతున్న గోపీచంద్ లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. నిడివి తక్కువగా ఉన్నప్పటికీ, ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. పురాణాల నేపథ్యంతో కూడిన ఒక చారిత్రక గాథను ఇందులో



చూపించబోతున్నట్లు అర్థమవుతోంది.

ఈ టైటిల్ వెనుక ఒక గొప్ప అర్థం దాగి ఉంది. పురాణాల ప్రకారం, భరతుడు అనే రాజు పరిపాలించిన ప్రాంతం కాబట్టి మన దేశానికి ‘భరతవర్ష’ అనే పేరు వచ్చింది. జంబూద్వీపంలోని తొమ్మిది వర్షాలలో (ప్రాంతాలలో) ఇది ఒకటి. ఉత్తరాన హిమాలయాల నుండి దక్షిణాన సముద్రం వరకు విస్తరించి ఉన్న పవిత్ర భూభాగాన్నే భరతవర్ష అని పిలుస్తారు. కాలగర్భంలో కలిసిపోయిన ఒక గొప్ప వీరుడి గాథను ఈ సినిమా ద్వారా దర్శకుడు సంకల్ప్ రెడ్డి మళ్లీ కళ్లకు కట్టబోతున్నారని చిత్ర యూనిట్ పేర్కొంది. ఈ సినిమాలో గోపీచంద్ సరసన అందాల భామ రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాసా చిట్టూరి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. గోపీచంద్ మార్క్ మాస్ యాక్షన్, సంకల్ప్ రెడ్డి మార్క్ మేకింగ్ కలిస్తే బాక్సాఫీస్ వద్ద విజయం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.